# లకలుకలు

పెద్దయ్య రచ్చబండమీద కూచుని, గ్రామస్థుల తగాయదాలు విని పరిష్కరిస్తూ పెద్దవాడైనాడు. దయా ధర్మమూ పాటిస్తాడు, పక్షపాతం లేదు, రచ్చబండే పెద్దయ్యకు ఆనంద మిస్తుంది. అవివేకం దౌర్జన్యం పెరిగిపోతున్నాయని విచార పడతాడు. చదువులవల్ల యేమీ లాభించటం లేదేమో అనుకుంటాడు. పిల్లలకు చదువు బదులు సత్ప్రవర్తన నేర్పితే యింత దౌర్జన్యం పెచ్చరిల్లదేమో నంటాడు. యెండాకాలపు యెండ యెనిమిదింటికే తీవ్రమవుతున్నది. రావిచెట్టు ఆకులు గలగలలాడినై.

నా వొద నువ్వు వినాల్సిందే పెద్దయ్యా! నీతోగాకెవరితో చెప్పుకోను? ఊరిలో మూడొంతుల భూమి నీదైపాయె ఇప్పటికీ వూరివాళ్ళు నీకు వెరుస్తున్నారు, అన్నది మల్లమ్మ.

నాకు కాదు వెరుస్తున్నదీ మల్లమ్మా! ఇంకా మన వూళ్ళో పాపభీతీ, ధర్మం మీద ఆపేక్షా తుడిచిపెట్టుకు పోలేదనాలి. మాకు మీరే చెప్పేపాటివారు. భూమికి దేనుళ్ళు అంటారు మిమ్మల్ని. పెద్దయ్య గుబురుమీసాల చాటున నవ్వు దాగింది.

నీ యెద్దేవా కేంలే పెద్దయ్యా, సంగమేశ్వరశాస్త్రి కొడుకు చేసిన నిర్వాకం తెలుసుగా పెద్దయ్యా? ఇపుడు యింకో కూతుర్ని మచ్చిక చేస్తున్నాడు, పావురాన్ని దువ్వినట్టు దువ్వుతున్నాడు, దాని ఆస్తిమీద కన్నేశాడు. నా కూతురు ఖర్మ బాగా లేదు, దూలానికి వురిబెట్టుకున్న మొగుణ్ణి చూసిన రోజునే

దానికి మతిబోయింది. అసలు జన్మతః మందమతి, చురుకైన పిల్లగాదు, కళ్ళు అద్దుకున్నది మల్లమ్మ.

ఊరికేనే అనుమానపడుతున్నావు మల్లమ్మా. పచ్చ కామెర్ల మనిషికి ప్రపంచమంతా పచ్చగా కనబడుతుంది.

లేదు, లేదు, పెద్దయ్యా! దానికీ నలుగు పెడుతుంటే కళ్ళారా జూసే అంటున్నా. తీయగా విశాలంగా నవ్వుతూ యేదో చెప్పి నమ్మిస్తున్నారు. వారికీ, దత్తు యివ్వటం, దత్తు చేసుకోటం ఆనవాయితీ. పొలాలు పరాయిగా పోనివ్వరు. యెవ్వడేనా 'రామ్మే,' 'పోమ్మ' అనరు. కుసుమను చెల్లించి దత్తు చేస్తాడు, ఆస్తి వాళ్ళ చేతికి చిక్కుతుంది, యేదో తక్కిరి బిక్కిరి చేసి దాన్ని తరిమేస్తారు. కూచోబెట్టి మేపుతారా, అది పని చెయ్యదు, తిండికి రెడీ, పనంటె నా వొళ్ళు భారకిస్తుందీ అంటుంది. వాళ్ళకలివి గాక 'మీ అమ్మ దగ్గరకే పో, వండి వడ్డిస్తుంది' అని నేర్పుగా పంపేస్తారు. నేనే ఆదుకోవాలి, కన్న కడుపు గదూ, కడుపు తీపి పోదు, తెలివిగలదయితే, వాడి దగ్గ ర్నుంచే యీ పాటికి లాగేది.

తల వూపుతూ వింటున్న పెద్దయ్య అన్నాడు. మంద మతి గాదే కుసుమ. బంగారుకి తావి అబ్బినట్టు, ఫ్లూట్ సారంగీ, వీణా వాయిస్తుందని చెప్పుకుంటారు.

మల్లమ్మ మూతివిరిచింది, అదేం గొప్పగాదు పెద్దయ్యా! మా అమ్మకూ, దాని మేనత్తకూ సంగీతమొచ్చు, ఆ పోలికలు వచ్చినై. తెలివిగలదైతే, మందమతి కాకపోతే, మేడమీద

బిడ్డను వదిలి పొద్దున్నే కిందకొచ్చిందా, నిద్రలేచి ఆకలై పోత పాలు యెరగని బిడ్డ యేడుస్తున్నాడేమో, పొరాడట మొచ్చిన బిడ్డ, మెట్లు దిగటం రాక జారిపడతాడేమో అని అనుకున్నదా? లేదు, బిడ్డ లేవనూ లేచి, మెట్లమీదకొచ్చి దొర్లి కిందికిపడ్డాడు. మెడ నరాలు చెదిరి, మెడ కుదేబడి, మెడ కదిలించలేక యేడిచాడు, జీతగాడు చూసి తెచ్చిచ్చాడు, అప్పుడెత్తుకున్నది, పాలు తీయనూ, కల్లాపి చల్లనూ, కూరలు కొయ్యనూ చేస్తు మరిచిపోయిందిట. మందమతి కాదంటావేం? బిడ్డను తెచ్చి యేడిస్తే, డాక్టరుకి చూపించాను, నేను వైద్యం చేశాను, తైలం రుద్దీ నరాలు రాస్తు నయం చేశాను, ఓ నెల పట్టింది, అప్పుడు కొడుకు నెత్తుకుని నవ్వుతూ వెళ్ళింది. భగవంతుడు వాడినీ తీసుకుపోయాడు. అయిదేళ్ళన్నా నిండలేదు బిడ్డకి, ఒంటరిదై పోయిందని యింటికి తెచ్చుకున్నాను. దానికి చెందాల్సిన యిల్లూ, పొలమూ దానికి చెందేట్టు చేసేప్పటికి నా హత మారింది. ఆదూరికే నవ్వుతూ తిరుగుతూ వుంటుంది. చిన్న పిల్లలడిగితే ఫ్లూట్ నేర్పుతుంది, మొహమద్దుకున్నది మల్లమ్మ.

అక్కడే చేతులు కట్టుకు నిలబడివున్న చాకలి నాగులు వంక చూశాడు పెద్దయ్య. వాడు రచ్చబండ శుభ్రం చేస్తాడు.

నువెళ్ళి కోదండ రామయ్యను పిలుచుకు రా, శాన్నాళ్ళైంది చూసి, నేను నడవలేకపోతున్నాను అన్నాడు.

నాగులుకి పథ్నాలుగేళ్ళు, చౌక్కా పంచె, నల్లని అబ్బాయి, కొద్ది దూరంబోయి వెనక్కు వచ్చాడు.

బాబే వస్తున్నాడు పెద్దయ్యా! అని నిలబడ్డాడు. ఈ లోపల మరికొంతమంది రచ్చబండ దగ్గర చేరారు.

కోదండ రామయ్య ఉభయభాషా ప్రవీణ, పట్నంలో జూనియర్ కాలేజీలో లెక్చరర్ వుద్యోగం చేస్తున్నాడు. మనిషి అందగాడు. నెమ్మదిగా మాట్లాడుతూ నవ్వుతూ చూస్తాడు. ధోవతీ, షర్టూ, పుత్తరీయం, చెవులకి పోగులూ, వేలికి వుంగరం, కాళ్ళకి చెప్పులూ నవ్వుతూ వచ్చి కూచున్నాడు.

యేం దండయ్యా! తండ్రికి మంచి పేరు తెస్తున్నావనుకుంటినే, నా అంచనా తప్పింది, నవ్వుతూ అన్నాడు పెద్దయ్య.

ఇక్కడికీ వచ్చిందీ యీమె. నా మీద కొండేలు చెప్పటమూ అయిపోయిందీ? తానేమీ స్ఫటికం గాదు పెద్దయ్యా గురివింద గింజే, నేనేమీ మోసకారినీ గాను, నాకు పరాయి సొమ్ముమీదా లేదు. కుసుమకు నామీద బాగా భ్రమ కలిగింది. యెక్కడ కనబడ్డా వెంటబడుతుంది. ఆ భ్రమ తొలగిపోవాలని దయగా చూస్తున్నాను. ఈ మల్లమ్మత్తయ్యకు యాగీ చేయటమంటే సరదా. ఆడపిల్లను వీధిలో చెంపలు పగలగొట్టమంటావా యేమిటి పెద్దయ్యా? నాకు చేతులు రావు, అంత నాజూకైన అమ్మాయి మీద చెయ్యి వేసుకోలేను, తీయగా నవ్వుతూ అన్నాడు.

మీ యింటికెందుకు తీసికెళ్ళావూ? మీ యింటిమీద కాకి మా యింటిమీద వాలదైపాయె. ఆ సంగతి, నీ కర్తవ్యం నువ్వు తలాయించినప్పుడే తేట తెల్లమైంది. మీరు ఆహితాగ్నులు గాదూ, మీది ఆర్ష సంప్రదాయం గాదూ? దుశ్చింత లేనిదీ రానిస్తారా? మీ ఆచారం పాడు గాదూ? దానికి మతి సరిగాలేక తిరుగుతున్నది. 'చెల్లి మొహానే లేదు గౌరవం.

ఇంత పిండం బడేస్తున్నాడు, వెలి అయిపోయి, అందరికీ దూర మైంది చెల్లి' అనే ఆలోచన వున్నదైతే, నీ వెంట బడుతుందా? నువ్వు తల్లిచాటు బిడ్డవని గ్రహించదా? నువ్వా దాన్ని వంచించాలని చూస్తున్నావు, నోట్లో గడ్డి పెట్టేవాళ్ళు లేక, అచ్చుబోసిన ఆంబోతులాగా తిరుగుతున్నావు. మల్లమ్మ గొంతు వాల్యూమ్ హెచ్చి కాళ్ళూ చేతులూ ఆడసాగినై.

"చూశావా పెద్దయ్యా! యెలా కడిగేస్తున్నదో, ఇవాళ న్యాయం తెలుసుకుందామనే వచ్చా, తానంత మర్యాదస్తురాలైతే, కూతుర్ని నామీద కెందు కొదిలిందీ? నాలుగు తన్ని యింట్లో కట్టేయక పోయిందీ వసుంధరనీ. మేసి రమ్మని దూడల్ని వదులుతారు చూడూ అలా వదిలింది. డబ్బుకోసమే వదిలింది, డబ్బొస్తున్నదనే పోనిచ్చింది, న్యాయం చెప్పు, పెద్దయ్యా. ఇప్పుడు గూడా కుసుమను ఆపటం చాతకాక, బేరం పెట్టింది మల్లమ్మత్త. 'దాన్నీ చెడగొడుతున్నావు, మా అబ్బాయి పట్నంలో చదువుతున్నాడు, డబ్బు పంపలేక పోతున్నాను. నెల నెలా హాస్టలు ఖర్చులూ, కాలేజీ ఫీజూ పంపించు' అని బేరం. అలా అనటమే గాక శలవులకని బ్రహ్మానందం యింటికి వస్తూనే నా మీదకి దాడి చేశాడు. 'నువ్విస్తావని చెప్పింది అమ్మ, డబ్బియ్యి పోవాలి, మూడు నెలల నించీ, హాస్టలు ఖర్చులు బాకీపడి అప్పులు చేశాను, తీర్చాలి' అని జిగురులాగా పట్టుకున్నాడు" కోదండ రామయ్య నవ్వుతుంటే శ్రోతలూ - నృలి కలిపారు.

"నామీదికి దాకొలిపిందత్త" మళ్ళా నవ్వాడు.

"గొప్పింటి బిడ్డవు గదూ, నా కూతురు నచ్చిందీ, దాని మీద మోజు పుట్టిందీ, చేసుకుంటాడులే, మర్యాదస్తుడని నమ్మి బోనిస్తే, చేసిన వంచన చాలక, చెప్పిన మాట చెప్పకుండా పుట్టెడబద్ధాలు అనర్గళంగా వల్లించావు. మగబిడ్డవు గదూ, స్వతంత్రించి చేసుకోలేవా?" పురిమింది మల్లమ్మ.

"మీకూ మాకూ తాతలనాటి వైరమైపోయె. దాయాది వైతివి. కూతుర్నెందుకు బోనిచ్చావూ? నన్నెందుకు రానిచ్చావూ? డబ్బుకోసమే. మీ వాళ్ళందరికీ డబ్బు మనుషులని పేరు. డబ్బు చూపిస్తే దేముడికూడా వెరవరు. హత్య చేయటానికూడా రెడీ" మళ్ళా నవ్వాడు దండయ్య. కూచునే చేతులు తిప్పుతూ అభినయిస్తాడు.

"రసవత్తరంగా వున్నది వీధి భాగోతం" అనుకుంటూ, అక్కడ పోగైనవారూ నవ్వుతున్నారు.

మల్లమ్మకు ఆవేశం వచ్చింది, "ఆఁహాఁ! చాలా దూరం వెళ్ళావే. మీవాళ్ళు కూటసాక్ష్యమిచ్చీ, తంపీలు పెట్టీ, కోర్టు కెక్కించీ, అప్పులు తీర్చలేక ఐపీలు దాఖలు చేసీ, పెళ్ళాం పేర ఆస్తి పెట్టి అది స్త్రీ ధనమని చట్టం చూపి సొమ్ము చేసుకున్నారు. అదంతా అర్థమే? మేము యెట్లాటి వారమైనా నీ గొప్ప బుద్ధేదీ? నేను డబ్బు మనిషినే అందామనుకున్నా, నీకు దొడ్డ బుద్ధి వున్నదా? మా తప్పులు ఒప్పు చేశావా? యెంగిలి మెతుకులు విదిలించాలని పన్నాగం పన్ని, నా కూతుర్ని లొంగదీశావు. ఆ వెఱ్ఱిబాగుల్ది గొఱ్ఱెలాగా తలూపి లోబడింది" అని బుసలుకొట్టింది.

"నేను యెంగిలి మెంతుకులు వేయటంలేదు. సరివడా యిస్తున్నాను. సరిపెట్టుకుంటున్నది వసుంధర దానికిలేనిబాధ నీకెందుకూ? కందకులేని దురద కత్తిపీటకెందుకు? నీకు అబ ఎక్కువ బావుకోవాలి. దాన్ని వాడుకోనిచ్చావూ? పెళ్లి దాన్నె త్తిన మొట్టి చెవులుపిండి యిచ్చినదాంట్లో చాలాభాగం వడ పీక్కుంటే దానికెట్టా సరిపోతుందీ? దానికి కడుపునిండా అన్నమే పెట్టలేకపోయావు. వంటినిండా గుడ్డలే వేయలేక పోయావు వళ్లుహూనమయెట్టు పనిచేసి, చినిగినగుడ్డలతో, అర్ధా కలితో, బడికేడుస్తూవెళ్తుంటే చూడలేకపోయేవాడిని. నవ్వు తున్న కోదండయ్యను చూస్తుంటే మల్లమ్మకి అరికాలిమంట నెత్తికెక్కింది.

"అంతజాలిగుండె గలవాడివీ, ఘనంగా పెళ్లాడి,యింటికి తీసికెళ్లక, నలుగురూ కింద పుమ్మేయకుండా, దానిమొహానే పడేట్టుచేశావు. అదిగొప్పతనమా? పౌరుషమా? మెచ్చుతారనే చేశావా?" మనిషి కదిలిపోయింది కోవంతో.

పెళ్లి చేసుకోక బోతేనేం? పిల్లల్నిచ్చావా, ముద్దుగా పెంచుకుంటున్నదా, ఇపుడు మేజరైంది. నువ్వుదాన్నేమీ చేయులేవు. "శాంతంగానేవున్నాడు. నవ్వుతూనేవున్నాడు.

"విన్నావుగా పెద్దయ్యా! మొండివాడి ముక్కుకోస్తే నెత్తురుతాగి "తియ్యగావున్నది" అన్నాడట. రేపు కుసుమకి పిల్లల్నివ్వదలచాడని తేలింది పెద్దయా! తనింటికి తీసికెళ్లి పురుడూపుణ్యం చూసే గుండెలు లేవు నాకూతురనియేడుస్తూ దాన్ని ఆదుకోవాల్సింది నేనే. ఇటువంటి ఆలోచనలూ అల

వాట్లు కలవాళ్ల కెట్లాపుడతాయో దాన్ని చంపి నేను చావాల్సిందే పెద్దయ్యా, వేరేమార్గంలేదు." మొహనకొంగేసుకుని, బోరుమనేడిచింది మల్లమ్మ.

పెద్దయ్యకి జాలివేసింది స్త్రీని ఆదుకోటంపోయి, యేడిపిస్తున్నాడే కోదండయ్య ఘటికుడే. గ్రంధసాంగుడే. అని ఆలోచించాడు. కోదండరామయ్య నవ్వు మొహంచూశాడు ఆ నవ్వులోనేదాగివున్న దతని మోసమంతా.

"ఊరుకోమల్లమ్మా. పెద్దదానివి కాలేదూ? యేడపరాదు నేను తీర్పు చెపుతా, వినండిద్దరు. నాకు మీరిద్దరూ నావూరివాళ్లే కోందండరామయ్యా! సరిగా విను. ఇటువంటిక్లిష్టపరిస్థితులు, అతిపాచీనకాలంనించీ వస్తూనేవున్నాయి.

మనుషులు గుంపులుగుంపులుగా మందలుమందలుగా తెగలు తెగలుగా జీవిస్తున్నప్పుడే, యింకాసరిగా యిళ్లుకట్టుకోడం నేర్వక ముందే. వచ్చాయి. తామున్నచోట భూమి నిస్సారమై, పండక, వర్షాభావం వల్ల, వతుగాసము నీరుగూడా లేక. అహారం కోసం వెతుకుతూ వెళ్లేవాళ్లు నీటి పాయలు, నీటి స్థావరాలుండి, తిండిదొరికేచోటుకనబడగానే, అక్కడినాయకునితో ఒప్పందంచేసుకుని, యింతవండించియిస్తాము, యిన్ని మేకలనూ, గొఱ్ఱెలనూ యిస్తాము, మమ్మల్నికూడ జీవించనీయండి అనేవారు. పాకలు వేసుకునీ, చుట్టుగుడిశ లేసుకునీ వుండేవారు, కానివయసొచ్చిన పిల్లలతో చిక్కులొచ్చేవి. వారి ఆచారాలూ, అలవాట్లూ, నమ్మకాలూ ఒకటిగావు వున్న కష్టాలు చాలక, యింకొ తెగపిల్లని తెచ్చేవాడు మగబిడ్డ

రుక్మాంగన మహారాజంతటివాడు, మోహిని అనే అమ్మాయిని, ముక్కుమొహంతెలియనిదాన్ని తెచ్చి, దానికోర్కె తీర్చటానికి సిద్ధమైనాడు మీకందరరకు తెలుసు. తోలుబొమ్మలాట చూశారు. ఈకథని వీధిభాగవతులాటం చూశారు. అనినవ్వాడు.

"చూశాము. విన్నాము" అని తలలూపారు శ్రోతలు.

పెళ్లి జరగదు. పెళ్లివద్దతేపేరు ప్రమాణాలువేరు రీతి రివాజులువేరు. ఇవిగాక కొత్తగా వచ్చేఅమ్మాయి స్వభావం తెలియదు. అదీయిబ్బంది. అది అందర్నీవిడదీస్తుందేమో ఐక మత్యం పాడుచేస్తుందేమోనని సందేహం, భయం. అందుకని ఒక పరీక్షపెట్టేవారు. దాంట్లో పిల్లా, పిల్లాడూ నెగ్గితే, ఒప్పు కుని, సంతోషించి. పెళ్లిచేసి తమతెగలోవుంచుకుని, తమ ఆచారాలు నేర్పేవారు. గర్భవతి అయిన స్త్రీని తెచ్చినా అదే పద్ధతి. అని ఆగాడు పెద్దయ్య.

"యేమిటా పద్ధతి పెద్దయ్యా!" ఒకవృద్ధుడడిగాడు.

చెప్తున్నా. ఒక్కనెలరోజులు ఆ అమ్మాయిని ఒక్కతినూ ఒకచోట వుంచేవారు, ఆమె వంచతామే చూచుకోవాలి. యేమీ యివ్వరు. దువ్వెనగూడాయివ్వరు. తక్కినవసలేయివ్వరు. పిల్లవాడు యీనెలరోజులూ, దాన్ని చూడటానికాచాయల క్కూడా వెళ్లరాదు. మాటమీదనిలబడాలి. ఆగాడు.

వెళ్ళినట్లు తెలిస్తేయేమిచేసెవారు? మరొకశ్రోత అడిగాడు.

ముందు మాటతప్పాడని ఋజువవుతుంది. మాటమీదనిల బడటమే ఘరవతీ గౌరవాన్నీ యిస్తాయి. గౌరవంకోల్పోయా

డన్న మాట, తమ తెగనించి పంపేస్తారు. చుట్టుపట్లతెగలకు యీ వార్త అందుతుంది. ఇట్లా యితరస్త్రీల నెంతమందిని చేరదీస్తాడో నని రానీయరు వాళ్లకూవయసొచ్చిన పిల్లలుంటారు. చూసి నేర్చుకుంటారు. కట్టుబొట్లుపోతాయి. వాతాయి. వాళ్లమ్మా యిలనూ మరొకడు తోలుకుపోతాడు.

మరిమంచియిళ్లు లేపంటివి మృగాలూ, వానా యెండా వాటికెలా తట్టుకుంటుంది? సందేహం వెలిబుచ్చాడో ఆసామి.

"వాటిబారినుండి ఆమెతనను తాను కాపాడుకోవాలి. అదే సమర్థత. ఆపురుషుడే కావాలని కోరుకున్నామె అసమర్థత చూపుతుంది. ఓర్మి, సహనం, పట్టుదలా. ధైర్యంవున్నాయని తెలిసిపోతుంది. తట్టుకోలేని అమ్మాయి పారిపోతుంది. లేదా తన వారిని చేరుతుంది. కాబోయేమగడు కాపాడడని తెలుసుకుంటుంది. మోహంపోతుంది అదలాగెలుచుకొస్తే, వీళ్లు పిల్లవాడిని వెంటబెట్టుకెళ్లి, దాన్ని తెచ్చి, స్నానం చేయించి, తలదువ్వి మంచిబట్టకట్టి నగలుపెట్టి, గౌరవంగా వేడుకలు చేసి, ఆచారప్రకారం పెళ్లితంతుచేసి, అందరికీ విందుచేస్తారు. అప్పటికి మగబిడ్డక్కూడా తిలిసి వస్తుంది పెద్దయ్య మోహం తుడుచుకొని నవ్వాడు.

అందరూచప్పట్లుకొట్లారు బాగుంది అన్నారు. ఇంతకీయేమని తీర్పు? కథవినటానికి బాగానేవున్నది అనడిగింది మల్లమ్మ

ఒక్క నెలరోజులు రునుమను పట్నంలో మానసిక వాధ్యులు కుదిర్చే యోగాశ్రమంలో వుండనీయి మల్లమ్మా! నేను చేర్పించివస్తా. ఖర్చులునావి, నువ్వు అక్కడికిపోరాదు.

కూతుర్ని చూడరాదు అని సభికులవంక చూశాడు పెద్దయ్య. తరవాతేమిటన్నట్లు చూశారు సభికులు.

యేం? కోదండరామయ్యా! నేను చెప్పిన కథ నీకు నచ్చలేదల్లే వున్నదే? వెళ్ళిపోతున్నావూ? వెళ్ళిపోకు, విను, నువ్వా ఆ యోగాశ్రమం దాపులకి వెళ్ళరాదు. కుసుమ గెలిచి వస్తుంది, నువ్వు మాటమీద నిలబడాలి, తర్వాత పెళ్ళి ఖర్చులు నావి, విందు చేస్తాను, ఒప్పదలేనా? అలా అడుగుతూ పెద్దయ్య లేచి నిలబడ్డాడు.

అపుడు కుండలులూ, గోళకులూ పుట్టుకురారు శ్రోతలలో ఒకబ్బాయి శాస్త్రి అన్నాడు నవ్వుతూ.

వెళ్ళిపోబోతున్న కోదండరామయ్య వెనక్కు తిలిగి నిల బడ్డాడు, కోపం లేకుండా నవ్వుతూ సమాధానమిచ్చాడు.

పెళ్ళి కూడా చేస్తావూ? పెద్దయ్యా? నువ్వెందుకు చేయాలి? నాకు తలిదండ్రులున్నారు, నాకు కుసుమ మీద లేదు యెం దుకు చేసుకుంటానూ? నెల గడువెందుకూ? పెళ్ళి చేసుకోవాలని వుద్దేశముంటే గదా ఒప్పదల.

మరి వీధినబడి తిరుగుతున్నది, ఆ భ్రమ వదిలిపోవాలని ప్రేమగా మంచిగా వున్నానంతే, నా తలిదండ్రులు నాకు సంబంధాలు చూస్తూనే వున్నారు. ఆ కోరిక వుంటే చేసుకోనా? అని వెనక్కు తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు కోదండ రామయ్య.

అందరూ అతను వెళ్ళినవేపే చూశారు.

— ০ —